కర్నూలు | నంద్యాల వార్త

22 నవంబరు , 2023 బుధవారం పేజీలు 4

# ఓటర్ల జాబితా పెండింగ్ విషయాలు పరిష్కరించండి

**: డిసెంబర్ 15నాటికి 17 వేల ఇళ్లు పూర్తి కావాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**



**కర్నూలు, నవంబర్ 21, ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా కు సంబంధించి పెండింగ్లో ఉన్న ఫార్ముల్ని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్లో ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓ లు, తదితరులతో రీ సర్వే, హౌసింగ్, ఎలక్షన్స్, ఆడుదాం ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకి రోజు ఫార్ముల్ని ఎక్కువగా వస్తూనే ఉంటాయని, వచ్చిన ఫార్మ్స్ ను ఎప్పటికప్పుడు డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ కి సంబంధించి చెక్ లిస్ట్ జనరేట్ చేయడంలో పురోగతి లేదని, ముఖ్యంగా కోడుమూరు, ఆలూరు, ఎమ్మిగనూరు మండలాలు అట్టడుగు స్థాయిలో ఉన్నాయన్నారు.. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ ఫార్ముల్ని జెనరేట్ చేసే పనులలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..రీ సర్వే కి సంబంధించి 160 గ్రామాల్లో విలేజ్ సర్వేయర్, విఆర్ఓ లాగిన్ లలో డేటా ఎంట్రీ నవంబర్ 20 వ తేది నాటికి పూర్తి చేయమని చెప్పామని, ఇంతవరకు కేవలం 127 గ్రామాలలో పూర్తి చేశారన్నారు .విలేజ్ సర్వేయర్, విఆర్ఓ లాగిన్ లలో డేటా ఎంట్రీ పనులు పెండింగ్ లో ఉన్న వారిని కలెక్టరేట్ కు పిలిపించి ఇక్కడే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు... అప్పుడే డిసెంబర్ 15వ తేదీ నాటికి ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేసేందుకు వీలవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.. ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడంలో 82 శాతం పురోగతి సాధించారని వెల్దుర్తి, కృష్ణగిరి, కోసిగి మండలాలు తక్కువ శాతం పురోగతి సాధించారని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత

2లో

# నాటుసారాపై .. విస్తృతంగా దాడులు..!

**- కర్నూలు టివి9 కాలనీలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్**



**కర్నూలు రూరల్,నవంబరు 21,ప్రభాతవార్త** జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కర్నూలు సబ్ డివిజన్ పోలీసులు బృందాలుగా ఏర్పడి మంగళవారం వేకువజామున కర్నూలు డిఎస్పీ విజయశేఖర్ సమక్షంలో కర్నూలు తాలుక సిఐ శ్రీరామ్ ఆద్వర్యంలో టివి9 కాలనీలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు డిఎస్పీ విజయశేఖర్,ట్రైనీ డిఎస్పీ భావనలు మాట్లాడుతూ నాటుసారా తయారీపై నిరంతర నిఘా ఉంచుతామన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ దాడులలో ఇద్దరిని అరెస్టు చేసి సరైన దృవపత్రాలు లేని 30ద్విచక్ర వాహనాలు,20లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 600లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేసినట్లు తలెఎఇపారు. ఈ ఆపరేషన్లో కర్నూలు దిశ పిఎస్ సిఐ కళా వెంకటరమణ, రూరల్ సిఐ కిరణ్కుమార్రెడ్డి, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాల్లో.. ఏసిబి ఫీవర్..!



- కుర్చీలో కూర్చోవాలంటేనే భయం.. భయం..!
- ఏసిబి తనిఖీలతో కార్యాలయాల్లో వణుకుతున్న అధికారులు
- రెవిన్యూ శాఖలో ఏసిబి చిక్కిన విఆర్వో,జూనియర్ అసిస్టెంట్
- ఎప్పుడు ఏ శాఖకు ఏసిబి వస్తుందోనని అధికారులను..

**వెంటాడుతున్న భయం**

• వివరాలు 2లో

**అవినీతి నిరోధక శాఖ అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా మారింది. ఎప్పుడు..ఎక్కడ ఏసిబి ఆకస్మిక తనిఖీలు, దాడులు జరుగుతాయోననే భయం అధికారులను వెంటాడుతోంది. గత కొద్ది రోజుల క్రితం ఎమ్మిగనూరు రెవిన్యూ శాఖలో డిజిటల్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, కోటేకల్ గ్రామ విఆర్వో శ్రీనివాసులు ఇద్దరు మూడు వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు చిక్కడంతో..ప్రభుత్వ కార్యాలయాల్లో భయం పట్టుకుంది. ప్రభుత్వ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఏసిబి అధికారులు ఏ రూపంలో వచ్చి దాడులు చేస్తారోనన్న భయంతో కార్యాలయాలకు సైతం సరిగా వెళ్లడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.**

**ఎమ్మిగనూరు ,నవంబర్ 21 ప్రభాతవార్త:** ప్రభుత్వం కూడా అవినీతి పరులను వదిలిపెట్టవద్దంటూ ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడంతో పాటు, ఏసిబి అధికారులను అప్రమత్తం చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఏసిబి అధికారులు ప్రభుత్వ కార్యాలయాలపై నిఘా పెంచినట్లు సమాచారం. అవినీతి అధికారుల భరతం పట్టేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అవినీతి పరుల గుండెల్లో అవినీతి నిరోధక శాఖ నిద్రపోతోంది. ఏసిబి ఆకస్మిక తనిఖీలతో ప్రభుత్వ శాఖల్లోని అవినీతి, అక్రమార్కులు గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. అవినీతిని ఉపేక్షించవద్దని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఇటీవల ఏసిబి అధికారులు దాడులకు ఉపక్రమించారు. గత కొద్ది రోజుల క్రితం ఎమ్మిగనూరు రెవిన్యూ కార్యాలయంలో డిజిటల్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, కోటేకల్ గ్రామ విఆర్వో శ్రీనివాసులు ఇద్దరు మూడు వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు చిక్కిన విషయం విధితమే. ఈ సంఘటనతో రెవిన్యూ అధికారులు, సిబ్బంది వణికిపోతున్నారు. ఈకార్యాలయంతో పాటు మునిసిపల్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసిబి నిఘా పెట్టిందనే సమాచారం జోరుగా సాగుతుంది. దీంతో ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు కుర్చీల్లో కూర్చోవాలంటేనే భయపడిపోతున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఏదో ఒక ప్రభుత్వ కార్యాలయంపై ఏసిబి దాడులు నిర్వహించి అధికారులను పట్టుకుంటు న్నారు. అవినీతికి చెక్ పెట్టేందుకు ఇటీవల కాలంలో ఏసిబి దూకుడు పెంచుతోంది. లంచావతారాల పీచమణి చేందుకు తనిఖీలు నిర్వహిస్తోంది.

# మొరాయించిన ఆర్టీసి బస్సు

**- ఆర్టీసి అధికారులపై మండిపడ్డ విద్యార్థులు, ప్రయాణికులు**



**తుగ్గలి,నవంబరు 21,ప్రభాతవార్త :** ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం,ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలకు గురికావద్దంటూ ఆర్టీసి అధికారులు ప్రచారంలో వదలగొడుతున్న విషయం తెలిసిందే. అయితే పత్తికొండ నుండి ముక్కెళ్ల,మారెళ్ల మీదుగా డోన్ వెళ్తున్న డోన్ ఆర్టీసి డిపోకు చెందిన బస్సు మారెళ్ల సమీపాన ఆకస్మి కంగా మొరాయించింది. అయితే ఆ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటువైపు ఒక్క ఆర్టీసి బస్సు కూడా లేకపోవడంతో విద్యార్థులు,డోన్కు వెళ్తున్న ప్రయాణికుల పరిస్థితి గందరగోళంగా మారింది. డ్రైవర్,కండక్టర్ను తమ పరిస్థితి ఏంటని ప్రయాణికులు అడగడంతో తాము చేసేదేమీ లేదు డిపో మేనేజర్కు సమాచారం ఇవ్వడం జరిగిందని ప్రయాణికులకు తెలిపారు. దీంతో ప్రయాణికులు ఆర్టీసి అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. కాలం చెల్లిన బస్సులు నడపడం వల్లే తమ ప్రయాణం తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. అయినప్పటికీ ప్రయాణికులు వేచి చూసి బస్సు ఎంతకీ కదలకపోవడంతో చేసేదేమీ లేక అటువైపు వెళుతున్న ఆటోలను ఆశ్రయించి తమ గమ్యస్థానాలకు చేరుకోవడం జరిగిందని విద్యార్థులు,ప్రయాణికులు వాపోయారు. అధికారులు గమనించి కాలం చెల్లిన బస్సులు కాకుండ కండీషన్లో ఉన్న బస్సులను నడపాలని ప్రయాణికులు కోరారు.

# మాజీ మంత్రి కేసు కొట్టివేత..

**నంద్యాల క్రైం, నవంబరు 21, ప్రభాతవార్తః**

2014లో మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో భూమా నాగిరెడ్డి వర్సెస్ శిల్పా వర్గీయులు ఒకరికోకరు దాడులకు పాల ్పడ్డారు. ఫరి ్నచర్ ధ్వంసం చేయగా కౌన్సిలర్లుకు రక్తగాయాలు అయ్యాయి. అప్పట్లో టిడిపి వర్సెస్ శిల్పా నాయకులపై టూటౌన్ పోలీస్స్టేషన్లో ఇరువర్గాలపై కేసు నమోదు అయింది. ఏ1 గా మాజీ మంత్రి శిల్పామోహన్రెడ్డి, ఏ2 గా దేశం సులోచనమ్మ, దేశం సుధాకర్రెడ్డి, తెలుగు కృష్ణమోహన్, రంగ ప్రసాద్, పడకండ్ల సుబ్రమణ్యం, షిండే నాగేశ్వర్రావు, అజ్మీర్లు ప్రైవేట్ కేసును పెట్టారు. అప్పటి నుండి వాయిదాలు పడుతూనే వచ్చాయి. మంగళవారం ఇరువర్గాల వాదోపవాదాలు విన్న రెండవ అదనపు జడ్జీ కిరణ్కుమార్ కేసును కొట్టివేస్తు అదేశాలు జారీచేశారు.



# చంద్రబాబు నమ్మిన గాంధీ సిద్దాంతం సత్యమేవ జయతే గెలిచింది



**కర్నూలు న్యూసిటి, నవంబరు 21, ప్రభాతవార్తః** స్కిల్ డెవలప్మెంటు కేసులో అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమకేసుపై ఆంధ్ర ప్రదేశ్ అత్యున్నత న్యాయస్థానం పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేయడంతో చంద్ర బాబు నాయుడు నమ్మిన టువంటి గాంధీ సిద్దాంతమైన సత్యమేవ జయతే మరొక్కసారి రుజువైందని సత్యం జయించి వైకాపా దృష్టచతుష్టయనం ఓడిందని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బిటి నాయుడు తెలిపారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు కోడుమూరు ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్రావు యాదవ్లతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు. ఈసందర భ్ంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని జడ్ప్లస్ భద్రతలో ఉన్న వారు దేశం విడిచి వెళ్లె వీలు ఉండదని అధికారులు చేసిన తప్పిదాలకు ముఖ్యమంత్రి హోదాలో ఉన్నవారిని ఎలా బాధ్యులను చేస్తారని స్కిల్ దెవ లప్మెంట్లో అవినీతికి సంబంధించిన రుజువులు సిఐడి చూపలేకపోయిందని కోర్టు తీర్పులో ప్రస్తావించిందని తెలిపారు. చట్టం న్యాయం తన పక్షాన ఉన్నందున ఖచ్చితంగా న్యాయమే గెలుస్తుం దని నమ్మారని వారి నమ్మకమే గెలిచిందని పేర్కొ న్నారు. ఏజి పొన్నవోలు సుధాకర్రెడ్డి, సీనియర్ ఐపిఎస్ సంజయ్లు ఇరువురు కూడ తప్పుడు రిపోర్టులు ఇచ్చి న్యాయవ్యవస్థను తప్పుదారి పట్టించారని అలాగే ప్రతి విషయాన్ని ప్రెస్మీట్లు ఇక్కడ ఢిల్లీలో పెట్టి పబ్లిసిటి చేశారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈదుర్మార్గమైన పాలనతో చంద్రబాబుపై తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను మోసగిస్తున్న వైసీపీ జగన్ వారి బృందాన్ని ఎదుర్కొని వారికి తగిన విధంగా సమాధానం చెబుతామని పేర్కొన్నారు.

# మత్స్యకార్మికులకు ప్రభుత్వ ఆర్థిక భరోసా..!

**- ఫిష్ ఆంధ్రా యూనిట్ల పంపిణి : జిల్లా కలెక్టరు**



**నంద్యాల, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధిః** మత్స్య సంపదపై అదారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తు అర్థిక భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మత్స్య దినోత ్సవం సంద ర్భంగా ఓఎన్జిసి కార్యకలాపాలతో జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్యకార కుటుంబాలకు నాల్గవ విడత ఆర్థికసాయంగా రూ.161.86 కోట్లను ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి బటన్నొక్కి నగదు మొత్తాన్ని నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టరుతో పాటు జేసి పి రాహుల్కుమార్రెడ్డి, ఏపీ బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు జి చంద్రశేఖర్, మత ్స్యశాఖ సంయుక్త సంచాలకులు రాఘవరెడ్డి, మత్స్యశాఖ సహాయ సంచాలకులు సంధ్యరాణి, మత ్స్యకార సొసైటి సభ్యుల, అక్వా రైతులు వీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మత్స్య సందపై అధాపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటూ అనేక రాయితీలు కల్పిస్తు అర్థికంగా నిలదొక్కుకోవడానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత ్సవాన్ని పురస్కరించుకొని అర్హులైన లబ్దిదారులకు టివిఎస్ ఎక్సల్ బండ్లు, ఫిష్ ఆంధ్ర యూనిట్ల మంజూరు పత్రాలు పంపిణి చేస్తున్నామన్నారు. వెలుగోడు రిజర్వాయర్ నందు పిఎంఎంఎస్వై పథకం ద్వారా సబ్సిడి కింద రూ.8.75 లక్షల విలువగల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. కలెక్టరేట్ అవరణలో మత్స్యశాఖ కింద వివిధ పథకాల ద్వారా 60 శాతం సబ్సిడితో అర్హులైన 15 మంది లబ్దిదారులకు రూ.75 వేల యూనిట్ విలువగల టివిఎస్ ఎక్సఎల్ బైకు తాళాలు అందజేశారు. అలాగే రూ.50 లక్షల యూనిట్గల ఫిష్ ఆంధ్ర వాల్యూ అడెడ్ యూనిట్ కింద రూ.20 లక్షల సబ్సిడి మంజూరు చేస్తు బి రామలక్ష్మమ్మ లబ్దిదారులికి ప్రొసిడింగ్ పత్రాలు కలెక్టరు అందేశారు. కార్యక్రమంలో జిల్లాలోని మత ్స్య సహకార సంఘాల సభ్యులు, ఫిష్ ఆంధ్ర లబ్దిదారులు, మత్స్య అభివృద్ధి అధికారి పామన్న, విఎఫ్ఏలు, ఎంపిఈఏలు తదితరులు పాల్గొన్నారు.

# విక్షిత్ భారత్ సంకల్పయాత్రకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

**నంద్యాల, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధిః** ఈనెల 25 నుండి వచ్చే ఏడాది జనవరి 26 వరుకు 60 రోజుల పాటు నిర్వహించే విక్షిత్ భారత్ భారత్ సంకల్పయాత్రకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందిగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని విడియో కాన్ఫరెన్స్ హాల్లో విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణపై జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్రెడ్డి, డిఆర్వో పుల్లయ్య సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 25 నుండి ప్రారంభమయ్యే విక్షీత్భారత్ సంకల్పయాత్ర విజయవంతం అయ్యేం దుకు అవసరమయిన ఏర్పాట్లను పక డ ్బందిగా పూర్తిచేసుకోవాలని సంబంధిత 17 శాఖల జిల్లా అధికారులను అదేశించారు. 60 రోజుల పాటు జరిగే



సంకల్పయాత్రలో సంబంధిత అధికారులు భాగస్వాములై జిల్లా, మండల, పట్టణ స్థాయి కమిటీలతో పాటు గ్రామస్థాయి కమిటీలను క ఊడ ఏర్పాటు చేసుకోని చేసుకోవాల్సి న ఏర్పాట్లుపూర్తి చేయడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సంక్షేమ పథకాల్లో కేంద్ర ప్రభుత్వ వాట ఉన్నపథకాలపై ప్రతే ్యక దృష్టిసారించి ప్రజల్లో విస్మృత అవగాహన కల్పించాల న్నారు. ఇంకా పథకాల లబ్దిపొందని వారిని గుర్తించి వారిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చొరవచూపాల న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సజావుగా అమలు అయ్యేందుకు వీలుగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ కింది స్థాయి వరకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. నిర్ణిత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమర్థవంతంగ అమలు చేసేందుకు కార్యోణ్ముఖులు కావాలన్నారు. అధార్ సర్వీసులు, ప్రధాన మంత్రి జీవనజ్యోతి యోజన, సురక్షభీమా యోజన, పోషణశక్తి నిర్మాణ అభియాన్, జన్ధన్ యోజన వంటి పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టరు అదేశించారు. కేంద్రం నుండి వచ్చే 4 వాహనాల ద్వారా రోజుకు రెండు గ్రామాల చొప్పున 489 గ్రామాల్లో పర్యటించేవిధంగా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలి

**- వెల్దుర్తిలో ఫిష్ ఆంధ్ర సూపర్ రెస్టారెంట్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్,పత్తికొండ ఎమ్మెల్యే..**

**వెల్దుర్తి, నవంబర్21,ప్రభాతవార్త** కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకోవాలని జిల్లాకలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జాతీయరహదారి లద్దగిరి క్రాస్రోడ్డు ప్రక్కన మంగళవారం ఫిష్ ఆంధ్ర సూపర్ రెస్టారెంట్,ట్రాన్స్పోర్టు వెహికల్ను జిల్లాకలెక్టర్ జి.సృజన,పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవిల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను మత్స్యకార కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పోషక విలువ కలిగిన చేపలను వినియోగించడం ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు.రెస్టారెంట్ను ప్రారంభించిన అనంతరం ఆమె ఎమ్మెల్యేతో కలిసి పదార్థాలను రుచి చూశారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అన్నారు. చేపల పెంపకాన్ని మరింత ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ బెల్లం మహేశ్వర్రెడ్డి,జిల్లా మత్స్యశాఖ అధికారి శ్యామలమ్మ,తహశీల్దార్ శివరాముడు, సచివాలయం గృహసారథుల మండల కన్వీనర్ దేశాయ్ సమీర్కుమార్రెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, బింగిదొడ్డి జగన్మోహన్రెడ్డి, శ్రీరాంరెడ్డి, పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు,ఎంపిటిసి రాజు, నర్సాపురం క్రిష్ణారెడ్డి,ఫిషరీస్ ఇన్స్పెక్టర్ బాలరాజు,ఎఫ్డిఓ స్వర్ణలత,ఎఫ్ఏ మంజుల,రెస్టారెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి లింగమయ్య విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

**మిడుతూరు, నవంబర్21, ప్రభాతవార్త;** మిడుతూరులో పలువురికి ఇంటిదేవుడు, ఆరాధ్య దైవమైన లింగమయ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. మిడుతూరులో బస్టాండు ఆవరణలో విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా దేవాలయం ముస్తాబయ్యింది. దేవాలయంలో గణపతి, లింగమయ్య, ఈశ్వరుడు, నంది విగ్రహాలు, జంటనాగులు విగ్రహాల ప్రతిష్ట పూజ కార్యక్రమాలు జరగను న్నాయి. ఈనెల 22వ తేదీన హోమం, 23న గ్రామంలో నూతన విగ్రహాల ఊరేగింపు, 24న యంత్రపూ జలతో పాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవతమూర్తుల ఆశీర్వాదాలు పొందాలని దేవాలయ నిర్వాహకులు తెలిపారు.



# వివాహిత ఆత్మహత్య..!

**బేతంచెర్ల,నవంబర్21, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న పి.మహేశ్వరి(34) అనే వివాహిత ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మంగళ వారం చోటు చేసుకుంది. మహేశ్వరి భర్త మధుశేఖర్ పని నిమిత్తం బయటకు వెళ్లాడు.అలాగే కుమారుడు గోపికృష్ణ, కూతురు సహస్రలు పాఠశాల లకు వెళ్లారు.ఇంట్లో ఎవరులేని సమయంలో మహేశ్వరి ఫ్యాన్కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పాఠశాల నుంచి వచ్చిన కూతురు సహస్ర తల్లిని చూసి ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇస్తూ రోదించింది. మహేశ్వరిని చూసిన కాలనీవాసులు మృతి చెందిందని పోలీసులకు సమాచారం ఇవ్వగా ఏఎస్ఐ లింగమయ్య సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బనగానపల్లెకు తరలించారు.



## వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలి



**కర్నూలు న్యూసిటి, నవంబరు 21, ప్రభాతవార్త:** కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ నాయకత్వంలోనే కర్నూలు నగరం అభివృద్ధి చెందుతుందని టిడిపి నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్ అన్నారు. మంగళవారం నగరంలోని 43వ వార్డు పరిధిలో రాజీవ్‌నగర్, బాబా బృందావన్ నగర్, వాణిజ్యనగర్‌లో తెలుగుదేశం పిలుస్తోంది నగరమా మేలుకో కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పన్నులభారాన్ని ప్రజలు భరించలేకపోతున్నారన్నారు. ప్రజలకు తెలుగుదేశం పార్టీ మద్దతుగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు కార్యకర్తలు వార్డులోని ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. మోసపూరిత మాటలతో వచ్చే నాయకులను నమ్మొద్దని ప్రజలను కోరినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కర్నూలులో టీజీ భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయన మహిళల స్వయం ఉపాధికి ఆయన కృషిచేస్తారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్య క్రమంలో నేతలు రాజశేఖర్‌రెడ్డి, ఏసన్న, రవి, నాగేశ్వర్‌రావు, ఆశోక్, వెంకటేష్, రాము, అంజి, భాస్కర్, సాంబ, కార్తిక్ భాగ్యమ్మ, సువేద లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోండి - డాక్టర్ కాంతారావు



**బనగానపల్లె రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌బీఎస్‌కే డాక్టర్ కాంతారావు అన్నారు. ఇందులో భాగంగానే మంగళవారం మండలంలోని అప్పలాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శివశంకరుడు అధ్యక్షతన విద్యార్థులకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. అలాగే డాక్టర్ కాంతారావు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రికార్డులను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా ఎంఎల్‌హెచ్‌పీ వోకి సంబంధించిన యాప్‌ను తనిఖీ చేసేవారికి ఆయన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంతారావు మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా పిల్లల్లో రక్తహీనత, దీర్ఘకాలిక వ్యాధులు మొదలైన వాటి గురించి తెలుసుకుని అరికట్టేందుకు ఉచిత వైద్యాన్ని అందజేయడం జరుగుతుందని కావునా ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం :-నలుగురిపై కేసు నమోదు



**మంత్రాలయం, నవంబర్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జయరాం నాయుడు మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన హరినాథ్‌రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన దాసరి పద్మావతి, బి.లక్ష్మి, బారికి సరోజ అనే నలుగురు వ్యక్తులు ఆటోలో కర్ణాటక నుండి మద్యం తరలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో ఆటోను తనిఖీ చేయించి మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. ఈ ఆటోలో 5 బాక్సుల మద్యం, సుమారు 480 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరివెంట సిఐ శేషాచలం, ఎస్ఐ సోమశేఖర్‌రావు, సిబ్బంది గౌస్ రబ్బానీ, గోపాల్, లింగప్రసాద్, షరీఫ్, రామచంద్రుడు, నరసింహారెడ్డి, ఇందుమతి తదితరులు ఉన్నారు.

## అక్రమ రవాణాదారులకు అండగా మారిన చలమ రేంజి?

**నన్ను ఎవరు అడ్డుకోలేరు ఎక్కడికక్కడ సెటిల్మెంట్లే? తగ్గేదేలేదు?**

**మామూళ్ల మత్తులో కొందరు అధికారులు యదేశ్చగా అక్రమ కలప కార్యకలాపాలు**

**నంద్యాల, నవంబరు 21ప్రభాతవార్తప్రతినిధి :** ఫారెస్టుల్లో అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన కొందరు అధికారుల అక్రమార్కుల వద్ద చేయ్యి చాపుతుండటముతో యద్దేశ్చగా కలప అక్రమ రవాణా సాగుతుందనే ఆరోపనలు బలంగా ఉన్నాయి. ఫారెస్టు డిపార్టుమెంటులో అక్రమ రవాహణాకు అడ్డంగా మారుతున్నారు. అందులో పని చేస్తున్న చాలా మంది చూపిచూడనట్లు వ్యవహరించడముతో అక్రమార్కుల రవాణా మూడు పువ్వుఉ అరుకాయలు దర్జాగా సాగుతుంది. ముఖ్యంగా ఎదురు రవాణా చేయు కొంతమంది అక్రమార్కులు చలమ అడ్డంగా చేసుకుని వారి కార్యకాపాలు సాగిస్తున్నారు. అ చలమ ప్రాంతంలో ఒక బొలోరో వాహనము అడవిలోకి సరాసరి వెళ్లి వస్తున్నా అక్కడిఅధికారులు చూడటము తప్ప చేసింది ఏమి లేదని అంటున్నారు. ఇంతా నంద్యాల జిల్లా అటవీ శాఖ నిత్యము చోటు చేసుకుంటుంది. నిత్యము అంజనేయ కొట్టాలకు సంబందించిన వెదురు అక్రమ రవాణాదారుడు అటవీ శాఖ అధికారులు కళ్ల కప్పి అర్‌యస్ గాజులపల్లె సమీపములోని బుగ్గిరోడ్డు ,పాత రైలు కట్ట వెంబడి బొలోరో వాహనంతో అడివిలోకి చోరబడి యద్దేశ్చగా వెదురు అక్రమ రవాణా చేస్తున్నాడని తెలుస్తోంది. వీరికి ప్రొటెక్షన్, వాచర్ల సహాకారము పుస్కలంగా ఉంటుందని అరోపనలు వినిపిస్తున్నాయి. అడవిని ప్రొటెక్షన చేయాల్సిన వాచర్లే అధికారుల కళ్లు కప్పి వెదురు అక్రమ రవాణా దారులతో చేతులు కలిపి అడవిని కొల్లకొట్టుతున్నారని విమర్శస్తున్నారు. ఇదంతా ఈమధ్య కాలంలో బసవాపురము చలమ రేంజిలో ప్రొటెక్షన్ వాచర్లకు సైకిల్లపై వెదురు తరలించే కూలీలకు సవాళ్లు కూడా విసురుకున్నారు. అదేమంటే మాలాంటి చిన్న పాటి కూలీలను పట్టుకొనే ఇబ్బందులు పెడుతున్నారు. కదా; నిత్యము అంజనేయ కొట్టాలకు సంబందించిన బొలోరో వాహనము ఏకంగా లోపలికి వెళ్లి వెదురు తరలిస్తుంది దాన్నెందుకు మీరు అడ్డుకోలేకున్నారు? అనే దానిపై ప్రొటెక్షన్ వాచర్లల సమాదాము వింటే అశ్యర్యము కలుగుతోంది? మీరు మాకు ఏమి ఇస్తున్నారు. మిమ్ములను అడవి లోపలికి పంపాడాని అంటు కూలీలపై అగ్రహము వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అధికారులు దీనిని గమనించండి మీ క్రింది స్థాయి వాచర్లు మీకు తెలియకుండా చేస్తున్న తంతు, పొరపాటు ఎవరైన ప్రశ్నిస్తే ఇదంతా మా అధికారులు తెలిసే చేస్తున్నామని వారికి పంపాల్సిన వాటా వారికి పంపుతున్నామని అందుకు మేము ఇలా సహకరిస్తు పోతున్నామని సమాదానము దాట వేస్తున్నారు. దీనితపై అధికారులు నిఘా పెంచుకుంటారో లేదా చూద్దాం;

## కొణిదేలలో రూ.19 కోట్లతో అభివృద్ధి పనులు



**నందికొట్కూరు, నవంబర్ 21, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కొణిదేలలో జగనన్న ప్రభుత్వంలో రూ.19 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లుగా వైసిపి మండల అధ్యక్షుడు జి.రవియాదవ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో రవియాదవ్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడు మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల వలన ప్రజలు అందరు సంతోషంగా ఉన్నారని, ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల అవసరాలు గుర్తించి వాటిని అమలు చేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్న ఇచ్చిన హామీ మేరకు అన్ని అమలు చేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలలో నిజం లేదని కొణిదేలలో దాదాపు రూ.19కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని, నియోజకవర్గానికి ఏమి కావాలన్న శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ప్రభుత్వం దృష్టికి, మంత్రుల దృష్టికి తీసుకెళ్ళి చేయిస్తున్నారని, సిద్దార్థరెడ్డి నాయకత్వంలో 2024 ఎన్నికల్లో జగనన్ననే సి.యం.ను చేసుకుందామని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అభివృద్ధి పనుల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్లు, సింగిల్ విండో చైర్మన్, వైకాపా నాయకులు పబ్బతి రవి, జబ్బార్, సర్పంచులు, ఎం.పి.టి.సి.లు, గృహసారధులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డుకు నాలుగురు అభ్యర్థులు నేమినేషన్ దాఖలు చేశారు - ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుభాన్

**పగిద్యాల, ఆగస్టు 10, ప్రభాతవార్త :** పగిద్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని 9వ వార్డుకు నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సుభాన్ తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ గుండెపోగుసాంబ, కాటెపోగు విద్యాసాగర్, మీనుగబాబు, చిన్నఈశ్వరయ్య అభ్యర్థులనుండి నేమినేషన్లు స్వీకరించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సుభాన్ తెలిపారు. 11,12,13తేదీలలో అభ్యర్థుల నామినేషన్లు పరిశీలిస్తామన్నారు. 14వతేదీన నామినేషన్ల ఉప సంహారణ, ఎన్నికల బరిలోనిలిచిన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామన్నారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామనీ 19వతేదీ ఉదయం 7గంటల నుండి 1గంటవరకు పోలింగ్ జరుగుతుందన్నారు. 2గంటల నుండి కౌటింగ్ ఉంటుందనీ పూర్తికాగానే గెలిచిన అభ్యర్థిపేరు ప్రకటించి ఎన్నికైనట్లు దృవపత్రాన్ని అందజేస్తామనీఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సుభాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీకార్యదర్శి ఉపేంద్రారెడ్డి పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుల తుది జాబితాకు కసరత్తు



**పెద్దకడబూరు, నవంబర్ 21, ప్రభాతవార్త:** 2023 ఖరీఫ్ సీజన్‌లో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు తుది జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు మండల ఏఓ వరప్రసాద్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వరాభావ పరిస్థితుల కారణంగా కరువు మండలాలు ప్రకటించడంతో రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ, రెవిన్యూ అధికారులు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికేఆర్‌బికె సిబ్బంది, వాలంటీర్ల ద్వారా నష్టపోయిన రైతుల వివరాలు సేకరించారు. ఇంకా ఎవరైనా నష్టపోయిన రైతులు ఉంటే నేటి సాయంత్రంలోపు పాస్‌బుక్‌లు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు ఆయా గ్రామాల్లోని ఆర్‌బికె కేంద్రాల సిబ్బందికి అందించాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మేటీలకు శిక్షణ తరగతులు



**పెద్ద కడ బూరు, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకంలో రిజిస్టర్ అయిన మేటీలకు మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక ఎంపిడిఓ మీటింగ్ హాల్‌నందు ఏపిఓ రామన్న శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో ఉపాధిహామీ పనుల్లో పనిచేస్తున్న మేటీలకు బ్యాచ్‌కు 50 మంది చొప్పున శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమంలో మేటీలు చేపట్టాల్సిన విధులు, బాధ్యతలు, పనుల కొలతలు తదితర వాటి గురించి వివరించడం జరుగుతుందన్నారు. రిజిస్టర్ అయిన ప్రతిమేటీ శిక్షణ తరగతులకు హాజరు కావాలని కోరారు. ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీల్లో శిక్షణ తరగతులకు తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఏలు రామోహన్‌రెడ్డి, అయ్యన్న, ఎఱ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన మద్యం ధరలు..!

**:- పెరిగిన ధరలతో విసిగిపోతున్న మద్యం ప్రియులు..**

**పత్తికొండ, నవంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మద్యం ధరలు పెంచడంతో పెరిగిన ధరలు చూపి మద్యం ప్రియులు విసిగిపోతున్నారు. మద్యం ప్రియులు పగలంతా కష్టపడి పనిచేసి రాత్రి అలసట తీర్చుకునేందుకు మద్యం సేవిస్తారు. అయితే పేద, మధ్య తరగతికి చెందిన మద్యం ప్రియులు పెరిగిన ధరలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఎప్పుడు పెంచుతుందో..ఎప్పుడు తగ్గిస్తుందో..అర్థం కాక మందుబాబులు తలలు పట్టుకుంటున్నారు. మద్యం దుకాణాల్లో ఇష్టారాజ్యంగా మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో పెరిగిన ధరలను చూసి లబోదిబోమంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించాలని మందుబాబులు కోరుతున్నారు.

## రెండు పసి ప్రాణాలు బలి కావడంపై ప్రభుత్వం బాధ్యత వహించాలి

**- వరుస ప్రమాదాలు జరుగుతున్నా నోరు మెదపని ఎమ్మెల్యే**

**- జనసేన నాయకులు తాహెర్‌వలీ**



**ఆదోనిలీగల్, నవంబర్21, ప్రభాతవార్త ;** మండలంలో రెండు పసి ప్రాణాలు బలి కావడంపై ప్రభుత్వం బాధ్యత వహించాలని, నియోజకవర్గంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నా ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని జనసేన నాయకులు తాహెర్‌వలీ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదోని నియోజకవర్గంలోని జాతీయ రహదారి మార్గం ఉంది. పట్టణంలోని పంజరాపోల్ ఒక మలుపు వద్ద రోడ్డు అటువైపు నుంచి ఇటువైపుకు మూడు అడుగులు హెచ్చు తగ్గు ఉంది. అంటే నిర్మాణంలో లోపమా కాదా అనే దానిపైన రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత అక్కడ బారికేడ్‌లు పెట్టి చేతులు దులుపుకున్న ప్రభుత్వ తీరును చూస్తుంటే ప్రజల ప్రాణాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ప్రజలకు అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా వరుస ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సోషల్ మీడియాలో విమర్శలను చూస్తూ మాట్లాడే ఎమ్మెల్యే ఇలాంటి ప్రభుత్వ వైఫల్యాలు కనిపించవా అంటూ ఎద్దేవా చేశారు. గత సోమవారం ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో అన్యంపుణ్యం ఎరుగని రెండు పసి ప్రాణాలను వదిలిన పరిస్థితిని ఆ గ్రామ ప్రజలందరికీ కలిచివేసిందన్నారు. ఈ సంఘటన జరిగిన తర్వాత కూడా ఎమ్మెల్యే లేదా సంబంధిత అధికారులు బాధ్యత వహించి సంఘటనా స్థలానికి చేరుకొని పరామర్శించాల్సిందిపోయి అక్కడికి రాకుండా నిర్లక్ష్యం చేయడాన్ని చూస్తే పేద ప్రజల పిల్లల ప్రాణాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ప్రజలందరూ ఒక్కసారి అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే వెంటనే స్పందించి అన్ని సంఘటన స్థలాలను పరిశీలన చేసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశరు.

## రాష్ట్రంలో వందేళ్లఅనంతరం భూమిపై సర్వే నిర్వహించేందుకు శ్రీకారం - మాజీ జెడ్పీటిసి

**పగిద్యాల, నవంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగ వందేళ్ల అనంతరం పట్టప్రాంతాలలో వ్యవసాయ ,గ్రామకంతం స్థిరాస్తులపై సర్వేచేయించేందుకు శ్రీకారం చుట్టిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి దక్కుతుందనీ మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో డ్రోన్ ద్వారా భూమి సర్వే విధానంపై ఆరాతీశారు. ఈ సందర్భంగా సర్వేర్ శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రోన్ 120s లోమీటర్ల ఎత్తులో ఆకాశంలో వ్యవహరిస్తూ ఒక్కరోజు 1500ఎకరాలకు సంబంధించిన మ్యాప్‌తోపాటు ఫోటోలు తీస్తుందన్నారు. దాని ద్వారా భూమి సర్వే నిర్వహించేందుకు సులభంగా వుంటుందనీ సర్వేర్ శ్రీనివాసులు వివరించారు. పాఠశాల క్రీడామైదానంలోడ్రోన్ చిన్నపాటి సైజుగల విమానంలాగ కనిపించడంతో విద్యారులు, ఉపాధ్యయులు, తండోపతండాలు తరలివచ్చి తిలకించారు. డ్రోన్ ఆకాశంలో విహరించి యదాస్థానంలో దిగడంతో అందరు ఆశ్చర్యపోయారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, వీఆర్‌ఓ నాగన్న, వీఆర్ఏలు, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా పెండింగ్ విషయాలు పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి ) : మండలాల ఎంపిడిఓ లను కలెక్టర్ ఆదేశించారు..ఆడుదాం ఆంధ్ర కి సంబంధించి కిట్లు వచ్చాయని వచ్చే వారం నుండి వాటిని షెడ్యూల్ ప్రకారంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.. సచివాలయాల వారీగా స్టాంగ్ ఆర్గనైజింగ్ కమిటీ లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. టెలి కాన్ఫరెన్స్‌లో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, కర్నూల్ ఆర్డీఓ హరిప్రసాద్, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, ఇంచార్జ్ హౌసింగ్ పీడీ సిద్దలింగమూర్తి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు-తెదేపా



**వెల్దుర్తి, నవంబర్21, ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు. స్థానిక 12వ వార్డులో బాబు ష్యూరిటీ, భవిష్యతకు గ్యారంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఈ ప్రభుత్వంలో ధరలు ఏ విధంగా పెంచుతున్నారో వివరించారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు వైకాపా ప్రభుత్వం నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలను ఆపేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో జరిగే ఎన్నికలకు తెదేపాకే మీ మద్దతు పలకాలని ఈ సందర్భంగా వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరభద్రుడు, చిన్నగోపాల్‌గౌడ్, నారాయణగౌడ్, సుధాకర్‌గౌడ్, రాఘవేంద్రగౌడ్, సూరి, రాంబాబు, చందు, అభి, ప్రసద్ తదితరులు పాల్గొన్నారు.

## జన సంపర్క అభియాన్‌లో విశ్వహిందూ పరిషత్ కోసం కార్యకర్తల సమీకరణ జరగాలి



**కర్నూలు విద్య, నవంబరు 21, ప్రభాతవార్త :** అయోధ్య రామమందిర నిర్మాణం సందర్భంగా నిర్వహించతలపెట్టిన జన సంపర్క అభియాన్‌లో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలంతా సమయమిచ్చి జిల్లా వ్యాప్తంగా అయోధ్య నుండి వచ్చిన పవిత్ర అక్షతల వితరణ చేయాలని జిల్లాలో 5 లక్షల హిందూ కుటుంబాలకు పవిత్ర అక్షతలు ఒక అయోధ్య మందిర నమూన ఫోటో, ఒక కరపత్రం ఇవ్వాలని తద్వారా విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని మంగళవారం నగరంలో విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక జిల్లా సమావేశంలో కేంద్ర విశ్వహిందూ పరిషత్ సహాయ కార్యదర్శి నాగరాజన్ పిలుపునిచ్చారు. విశ్వహిందూపరిషత్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాబోయే జనవరి 22వ తేదిన అయోధ్యలో జరగబోయే రాం లల్లా విరాజ్ మాన్ మహాప్రతిష్ఠాన సందర్భంగా దేశవ్యాప్తంగా పండుగలా జరుపుకోవాలని జిల్లాలోని అన్ని ఆలయాల్లో అలంకరణ, నామసంకీర్తనలు చేయాలని, అయోధ్యలో జరిగే మహాప్రాణ ప్రతిష్ఠాపన ప్రత్యక్ష ప్రసారం ద్వారా పెద్ద పెద్ద తెరలు ఏర్పాటు చేసుకోని వీక్షించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మందిర అర్చక ప్రముఖ్ శశంకర్, రాష్ట్ర అధ్యక్షులు నందినిసాయిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎస్ ప్రాణేష్, కోశాధికారి సండడి మహేశ్వర్, గూడ సుబ్రమణ్యం, ధర్మ ప్రసార్ కన్వీనర్, ఎవి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, కార్యదర్శి మాళింగి భానుప్రకాష్, జిల్లా కోశాధికారి అయోధ్య శ్రీనివాసరెడ్డి, భజరంగ్‌దళ్ సంయోజక్ రాజేష్, శివశంకర , మాతృశక్తి, దుర్గావాహినీ కన్వీనర్లు, కోడుమూరు, గూడురు, కల్లూరు, కర్నూలు, వెల్దుర్తి, కృష్ణగిరి, ఓర్వకల్లు, మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపెండేకల్‌లో గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం

**బేతంచెర్ల, నవంబర్21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంపెండేకల్ గ్రామం నందు గ్రామ దేవతలు సుంకులాపరమేశ్వరి, రాములమ్మ, పోతురాజు, వాల్మీకి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో విగ్రహాలను మేళతాళాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య గ్రామంలోకి తీసుకునిరావడం జరిగింది. వివిధ కార్యక్రమాల అనంతరం వేదపండితులు నూతనంగా నిర్మించిన ఆలయం నందు ప్రతిష్ఠించే విగ్రహాలకు జల, ధాన్యదివాసం కార్యక్రమాల అనంతరం యంత్రస్థాపనం నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు విరివిగా హాజరై గ్రామ దేవతల కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## ప్రజా సంక్షేమానికి జగనన్న కట్టుబడి ఉన్నాడు...

**- మరోసారి జగనన్నను సీఎంను చేసుకుందాం**

**ఆదోనిటౌన్, నవంబర్21, ప్రభాతవార్త;** జగనే జనం.. జనమే జగన్ అని వైఎస్సార్సీపీ మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, పట్టణాధ్యక్షుడు దేవా, పట్టణ కన్వీనర్ మధుసూదనశర్మ, క్లస్టర్-1 అధ్యక్షులు మహ్మద్‌స్వామి అన్నారు. మంగళవారం 21వ వార్డులోని ఎస్‌కేడీ కాలనీలో ఆ వార్డు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని కౌన్సిలర్ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవా, మధుసూదనశర్మ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు రాష్ట్రప్రజలకు 600 హామీలు ఇచ్చి నట్టేట ముంచిన ఘనత చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. 600 హామీల్లో కనీసం ఒక్క హామీని కూడా నెరవేర్చలేని నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు. కోట్లకు కోట్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టి దాచుకొని జైలుకు వెళ్లిన నాయకుడు చంద్రబాబు అని చెప్పారు. 40 యేళ్ల ఇండస్ట్రీ, 14 యేళ్లపాటు సీఎంగా కొనసాగి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని చెప్పారు. అక్కాచెల్లెమ్మలకు పసుపు, కుంకుమ పథకం కింద దారుణంగా మోసం చేశాడని ఆరోపించారు. మహిళా లోకం ఆగ్రహ ఆవేశాలకు 2019లో నామ రూపాలు లేకుండా కొట్టుకుపోయారన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని



నమ్మబలికి యువతను నట్టేట ముంచిన ఘనత బాబుకే దక్కిందన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి సంక్షేమ పథకాలను అందించిన జగనన్నకు మరోసారి అవకాశం ఇద్దామని, ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తాయన్న, దుర్గప్ప, విశ్వనాథరావు, శ్రీనివాసరెడ్డి, రమేష్, గోపాల్, కుజ్జూస్, తిక్కన్న, అన్ను, సచివాలయ ఉద్యోగులు, అధికారులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో.. ఏసిబి ఫీవర్..!

(మొదటి పేజీ తరువాయి ) : ప్రభుత్వ శాఖల్లో అవినీతి అధికారులు, సిబ్బంది వివరాలపై ఏసిబి దృష్టి సారిచినట్లు తెలుస్తోంది. రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ స్థాయి వరకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులతో పాటు, ప్రభుత్వ శాఖలపై ఏసిబి దాడులు విస్తృతంగా జరిగే అవకాశం ఉంది. వారానికొక సారి ఏసిబి అధికారులు తనిఖీలు, సోదాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కొంత కాలంగా ఉమ్మడి జిల్లాలో అవినీతి నిరోధకశాఖ అలజడి రేపుతుంది. సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే ప్రభుత్వ శాఖలపై ఏసిబి గురి పెట్టింది. అందుకే వారానికి ఓ ప్రభుత్వశాఖను టార్గెట్ చేసి దాడులు, తనిఖీలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా తహశీల్దార్, మున్సిపాలిటీ, రిజిస్ట్రేషన్, ఐసిడిఎస్, ప్రభుత్వ ఆసుపత్రిలను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతిని నిరోధించాలని రాష్ట్ర ముఖ్యమం త్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడితే నేరుగా ఫిర్యాదు చేయాలని 14400 నెంబర్‌తో కాల్ సెంటర్‌ను కూడా ప్రారంభించారు. అయినా ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఆగడం లేదని చెప్పవచ్చు. అవినీతి అధికారులు డబ్బులు లేనిదే పని చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫైల్ కదలాలంటే పైసలు ఇవ్వాలి సందేనసే పాత తరం మాట ఇప్పటికి కొనసాగుతూనే ఉంది. దీంతో ప్రజల అవసరాల దృష్ట్యా త్వరగా పనులు కావాలంటే పైసలు ఇవ్వక తప్పడం లేదని తెలుస్తోంది. ఏ ప్రభుత్వశాఖలో చూసినా ఇదే పరిస్థితి నెలకొందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే ముఖ్యంగా ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో ఓ అధికారి అవినీతి రాజ్యమేలుతుందని పట్టణం మొత్తం కోడై కూస్తుంది. అలాంటి అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేందుకు ఏసిబి సిద్దమైనట్లు సమాచారం.

**- కంపు కొడుతున్న మునిసిపాలిటీ.!**

ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో ఓ అధికారి పక్కా..కమర్షియల్ మారుపేరుగా మారాడు. నూతనంగా భాద్యతలు చేపట్టిన అనంతరం అధికార పార్టీ యువ నాయకుడితో చేతులు కలిపి చేతినిండా సంపాదించడం మొదలు పెట్టాడు. కొద్ది రోజుల అనంతరం ఆ యువ నాయకుడిని పక్కన పెట్టి నేరుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులను తన కార్యాలయానికి పిలిపించుకొని బేరసారాలు కుదుర్చుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి విభాగంలోని తలదూర్చి కిందిస్థాయి అధికారులతో చర్చించి పైసలివ్వందే ఏ పని జరగదని దందా సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ ఫైల్ కదలాలన్నా అటు అధికార పార్టీ నాయకులైనా, ఇటు కార్యాలయ ఉద్యోగులు ఎవరైతే నాకేంటని నిస్సగ్గుగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఎమ్మిగనూరు పట్టణంతో పాటు పట్టణ శివారులో మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలా.? మీరు కొనుగోలు చేసిన పొలాలకు నాలా కట్టకుండా, ప్లాన్ అప్రూవల్స్ లేకుండా..విక్రయించుకునేందుకు మేము సహకరిస్తాం..మీ అక్రమ వెంచర్ల వైపు కన్నెత్తి చూడకుండ ఉండాలా.? మీరు చేయాల్సిందల్లా ఒకటే..ఎకరాకు లక్షలు చొప్పున మాకు కప్పం కడితే చాలు..మీకు ఎటువంటి అభ్యంతరాలు ఉండవు..అంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ముడుపులు ఇవ్వకుండా వ్యాపారం చేసే వారికి చుక్కలు కనిపిస్తాయి. ఎవరైనా రియల్ ఎస్టేట్ వెంచర్ వేస్తే ఆ అధికారి వాలిపోతాడు. మాట వింటే సరి..లేదంటే ఆయా నిబంధనలు, అనుమతుల పేరుతో నరకం చూపిస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఎమ్మిగనూరులో మునిసిపాలిటీలో అవినీతికి పాల్పడుతున్న ఆ అధికారిపై అవినీతి నిరోధక శాఖాధికారులు నిఘా ఉంచినట్లు సమాచారం.

## త్వరలోనే యువగళం పాదయాత్ర ప్రారంభం



**మంత్రాలయం, నవంబర్ 21, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువ గళం పాదయాత్ర త్వరలోనే ప్రారంభమవుతుందని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని మరోసారి రుజువయ్యిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మద్యం కుంభకోణం, ఇసుక దందా వాటిపై చంద్రబాబు చేస్తున్న పోరాటానికి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకే చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి జైలులో వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు చంద్రబాబుపై ఎన్ని కుట్రలు పన్నినా న్యాయ వ్యవస్థలో చివరికి న్యాయమే గెలుస్తుందని నిరూపణ అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్, విజయరామిరెడ్డి, అశోక్‌రెడ్డి, వట్టెప్ప నరసింహులు, ఈరన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు



**దేవనకొండ, నవంబరు 21, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందని మండల జడ్పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జునలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దేవనకొండ సచివాలయం-1 పరిధిలో ఏపికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ప్రగతి వైపు తీసుకెళుతున్నాడని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. నాడు-నేడు కార్యక్రమంతో పాఠశాలల రూపురేకలను మార్చి విద్యారంగానికి సిఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న డ్రైనేజీ, సిసిరోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కబీర్, ప్రతాప్, మద్దిలేటి, పెద్దన్న, శ్రీనివాసులు, రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అండర్ -17 కబడ్డీ శిక్షణా శిభిరము



**వగిడ్యాల, నవంబరు 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైధానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) తపున ఉమ్మడి కర్నూలు జిల్లా అండర్ -17 కబడ్డీ జట్టుసభ్యులకు శిక్షణా మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపధ్యాయులు మధుసూధనరావు మాట్లాడుతూ శిక్షణా శిభిరము సందర్భంగా కబడ్డీ క్రీడాకారులకు మెలుకువలు నేర్పించడంతోపాటు మంచి వసతిని ఏర్పాటు చేయడం చేయడం జరిగిందన్నారు. ఫిట్‌నెస్ పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు క్రీడాకారులకు సూచించారు. సీనియర్ ఉపాధ్యాయులు రషీద్ మియ్య మాట్లాడుతూ రాబోయే ఎస్‌జిఎఫ్ తరుపున రాష్ట్రస్థాయిలో జరిగే అండర్ -17 కబడ్డీ లో పరస్పర సహకారంతో ఖచ్చితంగా ఉమ్మడి జిల్లా నుంచి స్థానం సంపాధించాలనీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, శిక్షకులు శివ, రామ్‌నాయక్ కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాత పద్దతిలోనే రిజిస్ట్రేషన్‌లు కొనసాగించాలి



**ఎమ్మిగనూరు క్రైం, నవంబర్ 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0ను రద్దు చేసి పాత వద్దతిలోనే రిజిస్ట్రేషన్‌లు కొనసాగించాలని దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు లేఖరులు నిరసన చేపట్టి ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైమ్ 2.0 అసలైన రిజిస్ట్రేషన్ పత్రాలు రావడం లేదన్నారు. కొత్త విధానం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతురని తెలిపారు. ఈ విధానం వల్ల ఎన్నో ఏళ్లగా జీవిస్తున్న దస్తావేజు లేఖరులు రోడ్డున పడటం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో దస్తావేజు లేఖరులు భీమిరెడ్డి, వెంకటేష్, సత్యనారాయణ ప్రసాద్, విజయ్ ప్రసాద్, చాంద్ పీరా, రంగస్వామి, మల్లి, నరేంద్ర, సోమేష్, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ధర్మమే గెలిచింది..

:- మాజీ వైస్ చైర్మన్ సాలీసాహెబ్



**ఆస్పరి, నవంబరు 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనలో ధర్మమే గెలిచిందని ఆలూరు మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ సాలీసాహెబ్ అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో టిడిపి మండల నాయకులు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాలీసాహెబ్ మాట్లాడుతూ అధినేత చంద్రబాబుపై కక్ష్యసాధింపుగా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపి, బెయిల్ రాకుండ అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా చివరకు న్యాయమే గెలిచిందన్నారు. చంద్రబాబుపై పెట్టిన కేసులను సాక్ష్యాధారాలతో సిఐడి అధికారులు నిరూపించుకోలేకపోయారన్నారు. టిడిపి నేతలపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వినర్లు ఎస్ తిమ్మన్న, శ్రీనివాసులుగౌడ్, తంగరడోన ఎంపిటిసి నరసన్న, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు వీరేష్, టిడిపి సీనియర్ నాయకులు బిణిగేరి శంకరయ్య, కుంబాలు నాగన్న, బాలన్న, యుగంధర్, విజయ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఐఆర్‌సిఎస్ సబ్ బ్రాంచ్ కమిటీ ఎంపిక

- గ్రామపంచాయతీ పారిశుద్ధ్యకార్మికులకు పరిశుభ్రత కిట్ల పంపిణీ



**వెల్దుర్తి, నవంబర్21, ప్రభాతవార్త :** వెల్దుర్తి ఐఆర్‌సిఎస్ సబ్ బ్రాంచ్ కమిటీని ఇండియన్‌రెడ్‌క్రాస్‌సొసైటీ జిల్లాచైర్మెన్ డాక్టర్. కెజి.గోవిందరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా వెల్దుర్తి మండల తహశీల్దార్ శివరాముడు, ఛైర్మెన్‌గా డాక్టర్ కెపి.ఆచారి, వైఎస్ ఛైర్మెన్‌గా కెవి.రమణ ఆచారి, సెక్రటరీగా డాక్టర్. రఘునాథ్‌రెడ్డి, ట్రెజరర్‌గా జి.పరమేష్, ఇసి మెంబర్లుగా శ్రీనివాసులు, దేవారెడ్డి, చక్రపాణిరెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, సుంకన్న, శివకుమార్, రాజాసుగుణాకర్, రమణాచలం, చంద్రశేఖర్‌లు ఎన్నికయ్యారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం ఆవరణలో గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, ఇఒ నాగేశ్వరరావు, దేవరాజ్ పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**బనగానపల్లె రూరల్, నవంబర్21, ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం అధ్యక్షతన పట్టణంలోని 1వ వార్డులోని 83వ బూత్ పరిధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే ఇటీవలే తేదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మిని మేనిఫెస్టోలోని భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్డర్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రబీ పంటల సాగుపై అవగాహన సదస్సు



**వెలుగోడు, నవంబర్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోత్కూరు గ్రామ సచివాలయం నందు రైతులకు రబీ పంటల సాగుపై మండల వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిరవహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ మాట్లాడుతు వెలుగోడు మండల వ్యాప్తంగా రబీ సాగు చేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఏవో పవన్‌కుమార్ మాట్లాడుతు 2023 నబీ సాధారణ కంటే తక్కువ వర్షపాతం దృష్ట్యా రబీలో వరి వద్దని, ఆరు తడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని, కె.సి.కెనాల్ తెలుగుగంగా ప్రాజెక్టు కింద వరి పంటలకు నీరు అందివ్వలేమని నీటి పారుదల శాఖ తెలిపారని కావున రైతులు ప్రత్యామ్నాయంగా వినుము, కుసుమ, అవాలు, పెసర మొదలకు ఆరుతడి పంటలు లేదా చిరుధాన్యాలు రాగి, కొర్ర, సజ్జ మాత్రమే సాగు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ సుధారాణి, ఆర్బికే ఇన్‌చార్జ్ నాగలింగం, వి.ఆర్.ఓ సుగుణాకర్, మాధవరం సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, మోత్కూరు వ్యవసాయ సలహా మండలి సభ్యులు విజయబాస్కర్‌రెడ్డి, బాలకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## వైసీపీతోనే పేదల అబివృద్ధి:యం.పి.పి



**క్రిష్ణగిరి, నవంబర్21, ప్రభాతవార్త :** వైసీపీ పార్టితోనే పేదల అభివృద్ధి సాధ్యమని మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిదిలోని కటారుకొండ గ్రామంలో జగన్ ముఖ్యమంత్రి చే యాలని కార్యక్రమంను మండల కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడు, పత్తికొండ మార్కెట్‌యార్డ్ వై.యస్ ఛైర్మన్ నగరిమాదవరావుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ పార్టి అదికారంలోకి వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధిని వివరిం చారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం నవరత్నాలు ప్రవేశపెట్టి ప్రతి వర్గం ప్రజలు లబ్ది పొందేలా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి ప్రసిడెంట్ కంభాలపాడు బ్రహ్మనందరెడ్డి, క టారుకొండ సురేశు, జయరామిరెడ్డి, ఆలా మాధవలక్ష్మిరెడ్డి, రహిమతుల్లా, రామ చంద్రుడు, వెంకటయ్య, పూడిచెర్ల చంద్రమెహన్‌గౌడు తదితరులు పాల్గోన్నారు.

## కుల గణాంకాలపై అధికారులకు దిశా నిర్దేశం



**బండిఆత్మకూరు, నవంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయం నందు అన్ని గ్రామాల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు కుల గణాంకాలపై విధి విధానాలపై సమావేశంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 27 నుండి డిసెంబరు 3వ తేది వరకు రాష్ట్రంలో కులగణన చేపట్టాలన్నారు. గ్రామంలో విఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ప్రతి ఇంటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలు, వారి కులం వివరాలు యాప్ నందు పొందుపరచాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కులగణాంకాల్లో ఏమైనా అవకతవకలు తప్పులు జరిగితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈసందర్భంగా ఎంపిపీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుల గణాంకాల నమోదు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని దీనికి అధికారులందరు సహకరించాలన్నారు. దీని ద్వారా ప్రభుత్వం యాప్‌లో పొందుపరిచిన నమోదు వివరాల ద్వారా వారి కులాల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, ఏపీఓ రాజశేఖర్‌రెడ్డి, మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శులు, వాలంటీర్లు, విఆర్వోలు పాల్గొన్నారు.

## పరిశోధన పత్రం విశ్లేషణాత్మకంగా ఉండాలి



**నంద్యాల విద్య , నవంబరు 21, ప్రభాతవార్త:** ఒక పరిశోధన పత్రాన్ని, పిహెచ్‌డి కోర్సులో ఏవిధంగా రాయాలి, దానికి సంబంధించిన డేటా ఏవిధంగా సమకూర్చుకోవాలని అనే అంశంపై అవగాహన సాధించినప్పుడు పరిశోధన పత్రం సృజనాత్మకంగా, విశ్లేషంగా, గుణాత్మకంగా తయారుచేయవచ్చని ప్రొఫెసర్ కెఎస్ గుప్తా, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పిహెచ్‌డి పరిశోధన పత్రాల ప్రచురణ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపకుడు ఎంచుకున్న అంశం అతనియొక్క అసక్తిని తెలియజేస్తుందని అప్పుడు సమగ్రంగా పరిశోధన పత్రాన్ని సమగ్రంగా రాయగలుగుతారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో పాటు అధ్యాపకుల అభివృద్ధిని కూడ కళాశాల కోరుకుంటుందని తెలిపారు. పరిశోధన పత్రాల విషయంలో వారు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బయ్య, అధ్యాపకులు, పిహెచ్‌డి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత యునాని వైద్య శిబిరానికి విశేష స్పందన



**నందికొట్కూరు, నవంబర్ 21, ప్రభాతవార్త:** పట్టణంలోని హాజీనగర్ ఉర్దు పాఠశాలలో 27వ వార్డు వైకాపా ఇన్‌చార్జ్ ఉస్మాన్‌బేగ్ సహకారంతో ఏర్పాటు యునాని వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం ఆయూష్ కమీషనర్ మరియు రీజినల్ డైరెక్టర్ ఆదేశ్శాల మేరకు జరిగిన కార్యక్రమంలో మునాని మెడికల్ ఆఫీసర్ జమాలుద్దీన్, వైద్య బృందం ప్రజలకు పరీక్షలు నిర్వహించి కావలలసిన మందులను ఉచితంగా అందజేశారు. దాదాపు 200 మంది పరీక్షలు చేయించుకున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. యునాని డాక్టర్ల బృందానికి ఉస్మాన్ బేగ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.ఫిరాన్‌సాహెబ్, డా.రహత్‌బీ, డా.అస్గర్‌సాహెబ్, డా.షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మైపర్‌లో రెండవరోజు నేషనల్ ఫార్మసీ వీక్ కార్యక్రమం



**కర్నూలు విద్య, నవంబరు 21, ప్రభాతవార్త:** కర్నూలు నగరం ఏ క్యాంపు నందు గల మైపర్ కళాశాల యందు కిమ్స్ హాస్పటల్ సౌజన్యంతో మైపర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా డయాబెటిస్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కిమ్స్‌హాస్పటల్‌కు చెందిన డా.వద్ది మురళీ కృష్ణ, సీనియర్ కన్సల్టెంట్ హెచ్ఓడి ఎమర్జేన్సీ డిపార్టుమెంటు దాదాపు 200 మంది మైపర్ విద్యార్థులకు నేషనల్ ఫార్మసీ వీక్ భాగంగా డ్రగ్స్ సేఫ్టీ దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో మైపర్ ప్రిన్సిపాల్ డా.జయరవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కాసర్ల సురేష్, కిమ్స్ హాస్పటల్ మేనేజరు కె మోతిబాష, ఇతర అధ్యాపకులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుల గణన సర్వేపై సమావేశం



**గడివేముల, నవంబర్21, ప్రభాతవార్త;** గడివేములోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి మంగళవారం కుల గణన సర్వేపై సమావేశాన్ని ఈఓపీఆర్డీ ఖాలిక్‌బాషా, డీటీ గురునాథ్ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు కులగణనపై చేపట్టాల్సిన అంశాలను వివరించారు. ఈనెల 27వ తేదీ నుంచి డిశంబర్ 3వ తేదీ వరకు సర్వే చేయాల్సి ఉంటుందని, యాప్ ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో గని, మంచాలకట్ట, కొర్రపోలూరు, గడివేముల, బిలకలగూడూరు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ



**ఆదోనిటౌన్, నవంబర్21, ప్రభాతవార్త;** ఆదోని డాక్టర్‌లు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నాలుగో విడత పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు 34 మంది టీబీ రోగులకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పౌష్టికాహార పొట్లాలను అందజేసినట్లు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. ఇలా ఆరు నెలలపాటు టీబీ మందులు, పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి వారు వాడే మందులు కూడా బాగా పని చేస్తాయన్నారు. క్రమం తప్పకుండా మందులు, పౌష్టికాహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం లాంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ క్రిష్ణమూర్తి, టీబీ ఆఫీసర్ షేకున్‌భాను, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, ఈసీ మెంబర్ ఓంప్రకాష్, వన్నపరాజు, టీబీ స్టాఫ్ బాబురాజు తదితరులు పాల్గొన్నారు. పా

## మంచినీటి సంపుకు మరమ్మతులు చేపట్టాలి



**ఆదోనిలీగల్, నవంబర్21, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఎంఐజీ కాలనీలో ఉన్న మంచినీటి స్టోరేజీ సంపుపై కప్పు భాగంలో మరమ్మతులు చేపట్టి, కాంపౌండ్ వాల్ (రక్షణగోడ) నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ నాయకులు తిప్పన్న అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎంఐజీ కాలనీలోని ట్యాంకు వద్ద ఉన్న సంపును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పట్టణ మున్సిపాలిటీ లక్షలాది రూపాయలు మంచినీటి కోసం వెచ్చించి రాంజల దగ్గర నీటిని ఫిల్టర్ చేస్తూ సంపులకు సరఫరా చేస్తున్నారన్నారు. అయితే ఎంఐజీలో ఉన్న సంపుకు పైభాగం సగం మరమ్మతులకు నోచుకోక ఓపెన్‌గా ఉండడంతో చుట్టుపక్కల పిల్లలు ఆడుకుంటూ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. ఇప్పటికే పెద్దమరివాణం గ్రామంలో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు రక్షణగోడ లేకపోవడంతో గత సోమవారం ఇద్దరు చిన్నారులు మృతిచెందారని వారు గుర్తు చేశారు. ఇలాంటి సంఘటన ఆదోని పట్టణంలో జరగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

## జగనన్న ముఖ్యమంత్రిగా మళ్లీ రావాలి



**చాగలమర్రి, నవంబర్21, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగా లంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరొకసారి జగనన్న ముఖ్యమంత్రి కావాలని మండల అధ్యక్షులు వీరభద్రుడు, జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం మండలంలోని డీవనిపెంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించి వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు అందించిన ఆర్థిక సహాయ జాబితాను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన, రైతులు, అక్కాచెల్లెమ్మలను, పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నరన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలోనే అమలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. నవరత్నాల ద్వారా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి మళ్లీ కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహబూబ్ దౌలా, తహసీల్దార్ సుభద్రమ్మ, ఎంపిటిసి శంకరబాయి, ఏఈ కొండారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఉప్పలపాటి రవి, తాగునీటి సంఘం అధ్యక్షులు శేష రమేష్, నాయకులు గణేష్‌రెడ్డి, శ్రీధర్, తోడేళ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, సుబ్బయ్య, వీరయ్య, ముల్లా ఖాదర్ బాషా, అబ్దుల్లా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకొని ప్రచురించాలి



**కౌతాళంరూరల్, నవంబర్21, ప్రభాతవార్త;** వ్యవసాయశాఖ సిబ్బందిపై వార్తా కథనాలు ప్రచురించే సమయంలో పూర్తి వివరణ తీసుకొని వార్తలను ప్రచురించాలని మండల వ్యవసాయ అధికారి శేషాద్రి ప్రింట్ అండ్ మీడియా మిత్రులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వివిధ దినపత్రికల్లో ప్రచురితమైన రైతులతో మ్యాగజైన్ పేరుతో రూ.300 వసూలు అనే కథనానికి స్పందించిన మండల వ్యవసాయశాఖ అధికారి సమాధానమిచ్చారు. గత రెండు సంవత్సరాల నుంచి డా.వైఎస్సార్ మ్యాగజైన్‌ను రైతులతో సంవత్సరం చందా కింద రూ.300 చొప్పునరరతిరైతు వారివారి గ్రామాల్లోని వీఏఏ, వీహెచ్ఏ, ఎంపీఈఓలకు చందాలు రూ.300 కట్టించాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఇందుల్పోరరతి ఆర్బీకేకి 15 నుంచి 20 మంది రైతులతో సంవత్సరం చందా కట్టించాల్సి ఉందన్నారు. కానీ రైతులు ఎవరూ ముందుకు రాకపోవడంతో రైతుభరోసా కేంద్రాల సిబ్బంది వారివారి చేతుల నుంచి దాదాపు రూ.4500 వరకు సొంతంగా చందాలు కట్టి రైతులకు ఆ మ్యాగజైన్‌లను అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సెప్టెంబర్-2023 మాసానికి సంబంధించి రెన్యూవల్, ఫ్రెష్ సబ్ స్క్రిప్షన్ చేయాలని ఆదేశాలు వచ్చాయన్నారు. ఆ మేరకు ఆర్బీకే సిబ్బంది రైతులకు తెలియజేశారని, ఇందులో ఎవరూ అక్రమంగా వసూళ్లకు పాల్పడలేదని వివరణ ఇచ్చారు. బలవంతంగా ఎవరూ చందాను కట్టించడంలేదని చెప్పెపరు. ఈ విషయాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా వారు గమనించాలని కోరారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం, వ్యవసాయ సిబ్బంది త్వరితగతిన నష్ట నివేదికలను ప్రభుత్వంకు అందించడం పట్ల ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి వ్యవసాయశాఖ అధికారులను అభినందించారని ఆయన చెప్పారు.

## జగన్‌కు ఓటువేస్తే

## మరో బీహార్‌ను చూడాల్సిందే

- టీడీపీ యువనాయకుడు గౌతమ్‌కుమార్‌రెడ్డి



**బేతంచెర్ల, నవంబర్21, ప్రభాతవార్త:** రాష్ట్రం కొనసాగుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకై మరోమారు ఓటువేస్తే రాష్ట్రాన్ని బీహార్‌లాగా చూడాల్సిందేనని టీడీపీ యువనాయకుడు గౌతమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని 1,5 వార్డుల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలతో పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో అనుహ్యమైన మార్పు రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉన్న సహజవనరులన్నింటిని కొల్లగొట్టి అక్రమ మార్గంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ది చేసింది శూన్యమన్నారు. సంపదను సృష్టించాల్సిందిపోయి బినామీ కంపెనీల పేరుతో ఉన్న సంపదను దోచేస్తున్నారన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డికి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దివాలా తీయించి మరో బీహార్ రాష్ట్రంగా మార్చడం ఖాయమన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి పట్టం కట్టడంతోనే మార్పు సాధ్యమన్న విషయాన్ని గుర్తించాలన్నారు. మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్, రమేష్‌రెడ్డి, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, ఎన్.రామనాథం తదితరులు పాల్గొన్నారు. అలాగే 6వ వార్డులో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డిలు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వీరితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'బాబుతోనే భవిష్యత్తు ..

## బీసీ ఇందిరమ్మ'



**కొలిమిగుండ్ల, నవంబరు 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే ముడిపడి వుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ ఇందిరమ్మ పెర్కొన్నారు. మంగళవారం మండలంలోని కోరుమానుపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ .. భవిష్యత్తుకు గ్యారంటీ .. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ది చెందుతుందని ఆమె అన్నారు. టిడిపి ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోపై ప్రజలకు వివరించారు. ప్రస్థుత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, అంబటి వివేకానందరెడ్డి, కోరుమానుపల్లె నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, నడిపి హుసేని ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**

**1st Floor, Triveni Complex, Abids, AT : Hyderabad**

**O.A. No.596 OF 2023**

**HDFC BANK LIMITED** ... Applicant

**AND**

**M/s. PARIMALA AGENCIES AND OTHERS** ... Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,

1) **Mr. Boggarupu Sarat, S/o. Boggarapu Subramanyam,** Age : 43 Years, Occ : Business, D.No.52/140A, Upsterie, Peddamarket, Kurnool, Kurnool District-518001, Andhra Pradesh.

... Defendant No.2

Please take the summons in the above **O.A.No.596 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs.2,43,59,540.38 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu daily,** Kurnool District Edition newspaper and posted the matter to **22.11.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, You, the Defendants are directed as under :-

(i) To show cause within thirty days of the Service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties:

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **22.11.2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to way the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this day 06th day of October, 2023**

**(By order of the Court)**

**Asst Registrar**
**Debts Recobery Tribunal-II**
**Hyderabad**

# నిత్యము మురికి నీటిలో నడువాల్సిందేనా..





**నంద్యాల నవంబరు 212,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల, జిల్లా కేంద్రము అయిందంటే అందరు ఎంతగనో సంతోసించారు. ఎందుకంటే జిల్లా అయితే అన్ని హంగులతో పాటు రోడ్డు, వీదులు, మున్సపాలి్ట వ్యవస్థ తీరు ఎంతో మెరుగు పడి ఇక్కడ ప్రజల అనారోగ్యము పాలు కాకుండా ఉంటుందని అందరూ ఊహాలోకములో తేలియాడారు. కాని వారి అశలను ఇక్కడి అదికారులు అడిఅశలు చేస్తు ప్రజలకు అసుపత్రిలో నుంఇ తెస్తున్న సర్జకల్ వేస్టు,వ ్యర్ధపదాల వల్ల వచ్చే దురువాసలనుతో పాటు ఇల్లలోని మురికి నీరు బయలకు వచ్చి పిల్ల కాలువలను సైతము మరిపిస్తుంది. ఇలాంటిదీ నంద్యాలలో హరిజనపేట, అలాగే యన్‌జిఒ కాలంలోని అంజనా నగరులోని వీదులు దుస్థితి చూడముచ్చటగా కనిపిస్తుంది. ముఖ్యంగా యన్‌జిఒ కాలనీలోని అంజనా నగరులో ఇళ్లలో నుంచి వచ్చే మురికి నీరు గత 25 రోజులుగా రోడ్డుపై పారుతున్నా సచివాలయ సిబ ్బందికి చెప్పిన పట్టించుకోవడములేదని వార్త ప్రతినిది ముందు వాపోయారు. కాలనీవాసులు అసిస్టెంట్ కమీషనరు దృష్టికి తీసుకుని పోగా సచివాలయ సిబ ్బంది పరిస్కారము చూపాలని అదేశించారటా కాని 25 రోజులు గడస్తున్న అ సిబ్బంది జాడ లేదని అంటున్నారు. 25 రోజుల నుండి మురికి నీటిలో రాక పోకలు చేయాల్సి వస్తుందని అంటున్నారు. అవి చేస్తున్నాము ఇది చేస్తున్నామని గొప్పలు చెబుతున్న మాటలు ఏమి చెయ్యడము లేదనేదిఈ నగరును చూస్తే తెలుస్తుంది.ఈ అంజనా నగరు మురికి నీటి కష్టాలు ఏ అంజనీ పుత్రుడు తీరుస్తాడో చూడాలి మరీ...

# భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర కో-ఆర్డీనేటర్



**నందికొట్కూరు,నవంబర్ 21,ప్రభాతవార్త:** పట్టణంలోని భవిత కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర కో-ఆర్టీనేటర్ డా.రాధిక అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆమె కేంద్రంలోని దివ్యాంగుల చిన్నారుల పరిస్థితులను చెవిటి, మూగ పిల్లలకు సంభంధించిన పరికరాలను పరిశీలించి వాటి ద్వారా వారు ఎంత వరకు స్పంధిస్తున్నారని తెలుసుకున్నారు. అక్కడే ఉన్న చిన్నారుల తల్లులతో మాట్లాడగా మేము పిల్లల కోసం ఇక్కడే ఉండిపోతున్నామని దీంతో ఉపాధి కరువు అయిందని సెక్యూరిటి కింద ఏడాదికి రూ.3వేలు మాత్రమే ఇస్తున్నారని ఆమె దృష్టికి తెచ్చారు. దీనిపై ఆమె స్పంధిస్తు వెలుగు కార్యాలయంలో మీరు ఏదైన కుట్టుమిషన్, లేదా పరికరాలు తయారు చేసే విధంగా శిక్షణ తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతు అన్ని కేంద్రాల కంటే ఇక్కడ అందరి సహాకారంతో కేంద్రం చాలా బాగుందని ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. కేంద్రాలలో పని చేస్తున్న ఐఆర్‌టి సిబ్బందికి మూడు ఏళ్ళుగా వేతనాలు లేవని, భవిత కేంద్రానికి ఇచ్చే నిధులు ఇవ్వడంలేదని కో-ఆర్డీనేటర్ దృష్టికి తేవడంతో ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డీనేటర్ రఘుస్వామిరెడ్డి, యం.ఇ.ఓ.శ్రీనువాసులు పాల్గొన్నారు.

# వి.బి.ఆర్ లోకి చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే



**వెలుగోడు,నవంబర్ 21,ప్రభాతవార్త:** ప్రపంచ మత్స్య దినోత్సవం సంధర్భంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం దాత్వరా సబ్సిడిపై 17లక్షలల చేప పిల్లలను తెలుగుగంగ వెలుగోడు రిజర్వాయర్‌ఒకి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ మత్స్య అభివృద్ధి అధికారి, వివిఫ్ఎ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం సాధ్యం

:- మంత్రి తనయుడు,యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్



**హాళగుంద,నవంబరు 21,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు, యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో వై ఏపి నీడ్స్ సిఎం జగన్ కార్యక్రమానికి మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు గ్రామంలోని నాయకులు,కార్యకర్తలు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ ఆవరణలో సర్పంచ్ క్రిష్ణవేణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలన సుపరిపాలనగా ఉందన్నారు. నాలుగున్నరేళ్లలో సంక్షేమ,అభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలిపారన్నారు. హెబ్బటం గ్రామానికి చేసిన మంచిని గణాంకాలతో సహా కళ్లకు కట్టినట్లు వెల్లడించి సంక్షేమ పథకాల బోర్డును స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. రానున్న 2024ఎన్నికల్లో సిఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుని ఆలూరు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం నాయకులు శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీవుల్లా,,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,సింగిల్‌విండో చైర్మన్ వందవాగిలి మల్లికార్జున,బోర్డు అడ్వైజరింగ్ చైర్మన్ ఇంగళదహాల్ మల్లికార్జున,నందీష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,అయ్యాళప్ప,గుబ్బళ్లి లక్ష్మన్న,నరసప్ప, ఎంపిటిసి ఉరుకుందప్ప తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం..

:- పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి,నవంబరు 21,ప్రభాతవార్త :** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జి ఎర్రగుడి గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సర్పంచ్ జిట్టా లక్ష్మీదేవి,జడ్‌పిటిసి పులికొండ నాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి,సిజి తాండ లక్ష్మీలతో కలిసి ఎమ్మెల్యే హెల్త్ క్లినిక్,సచివాలయం,రైతుభరోసా నూతన భవనాలను ప్రారంభించారు. అలాగే వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించి జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జి ఎర్రగుడి, రాంపురం సచివాలయానికి డిబిటి నాన్ డిబిటి ద్వారా ప్రజలు పొందిన సంక్షేమ పథకాల లబ్దిని డిస్ప్లే బోర్డు ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో గడిచిన నాలుగున్నరేళ్లలో సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతిఒక్క లబ్దిదారునికి అందించడం జరిగిందన్నారు. రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు విత్తనాలు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. హెల్త్‌క్లినిక్ ద్వారా ప్రతిపేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రి ద్వారా వైద్య చికిత్సలు అందించడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా నీరు-చెట్టు పేరుతో భారీగా అవినీతికి పాల్పడి దోచుకుతిన్నారన్నారు. దీంతో ప్రతిఒక్కరు గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి వాలంటీర్లు,గృహసారథులు,కన్వీనర్లు వెళ్లి వై ఏపి నీడ్స్‌జగన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించి రాబోయే రోజుల్లో మరోసారి జగనన్నకు అండగా నిలవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మీ తాండకు చెందిన బలరాం నాయక్‌కు రెండు కాళ్లు లేవని జీవనోపాధి కొరకు సిఎం దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే సిఎం జగనన్న మంచి మనసుతో అతని కుటుంబానికి రూ.5లక్షలు ఎర్రగుడి గ్రామానికి చెందిన వడ్డే మోహన్, తిమ్మరాజు కుమార్తె రితికి పుట్టుకతోనే చెవిటి భాదపడుతుండడంతో ఆమె ఆపరేషన్ నిమిత్తం సిఎం సహాయనిధి ద్వారా రూ.5.30లక్షల చెక్కును భాదితులకు అందచేశారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి జగన్నాథ్‌రెడ్డి,సచివాలయ కన్వీనర్ హనుమంతు,మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప,మాజీ చైర్మన్ జిట్టా లక్ష్మీదేవి,అట్లా గోపాల్‌రెడ్డి,వైస్ ఎంపిపిలు మల్లికార్జునరెడ్డి,ఎర్రనాగప్ప,మాజీ జడ్‌పిటిసి నారాయణ నాయక్,బసిరెడ్డి, నాగభూషణంరెడ్డి,సుధాకర్‌రెడ్డి,తుగ్గలి శేఖర్‌రెడ్డి,లయోలా విష్ణువర్ధన్‌రెడ్డి,అమీనాబాద్ రామాంజనేయులు ,రాతన ఉమామహేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి,గుంత రఘు,సోమశేఖర్‌రెడ్డి,గిరిగెట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, రంగనాథ్‌రెడ్డి,రాంపురం గంగాధర్,గోవిందరాజులు,హుసేన్ సాహెబ్,బద్రి, రామునాయక్,దివాకర్,పసుల హనుమన్న,శభాష్‌పురం రాఘవరెడ్డి,హనుమంతరెడ్డి,వడ్డే వెంకట్రాముడు,ఈఓఆర్‌డి తిరుపాల్,ఏఓ పవన్ కుమార్,పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ,గోపాల్,శివ,సచివాలయ అగ్రికల్చర్,వాలంటరీలు,సిబ్బందితో పాటు వైసిపి నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పార్టీకి సంబంధం లేని వ్యక్తులను ప్రకటించడం శోచనీయం



**ఆదోని రూరల్,నవంబరు 21,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవిశెట్టి ప్రకాష్ కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్న వారిని వివక్షకు గురి చేస్తూ,పార్టీ సిద్దాంతాలు,క్రమశిక్షణను పక్కనపెట్టి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,కార్యదర్శులను పార్టీకి సంబంధం లేని వ్యక్తులను పత్రికల్లో ప్రకటించడం శోచనీయమని ఆదోని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ సంస్థగత ఎన్నికలు గత ఏడాది జరిగాయని ఈ ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గం నుంచి తాను నామినేషన్ వేయడం జరిగిందని ఎన్నికల అనంతరం యువజన కాంగ్రెస్ ఆదోని నియోజకవర్గ అధ్యక్షులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుల సమక్షంలో తనను ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ విధంగా పార్టీకి పనిచేస్తున్న తనను వివక్షకు గురి చేస్తూ పార్టీకి సంబంధం లేని వ్యక్తులను యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,కార్యదర్శులు అని ప్రకటించడం ఎంతవరకు సమంజసమన్నారు. యువజన కాంగ్రెస్ సభ్యులను చేర్చుకోవాలన్నా,ప్రకటించాలనుకున్నా ప్రోటోకాల్ ప్రకారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులను సంప్రదించి ప్రకటించాలన్నారు. అనంతరం ఇంచార్జ్ నీలకంఠప్ప మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ నిర్వహించని విధంగా యువజన కాంగ్రెస్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలను నిర్వహించారన్నారు. ఈ ఎన్నికల్లో నామినేషన్ వేసి దేవిశెట్టి వీరేష్ ఎన్నుకోబడ్డారన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండ చూసుకోవాలని కోరారు. ఇదిలాగే కొనసాగితే అధిష్టానంతో సంప్రదించి పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యనిర్వాహణ అధ్యక్షులు దిలీప్‌దోక,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ కార్యదర్శి సాయినాథ్,యువజన నాయకులు శ్రీనిత్,రామాంజి తదితరులున్నారు.

# ఈనెల 30 వరకు పదవతరగతి పరీక్ష ఫీజు చెల్లించుటకు గడువు పెంపు



**నంద్యాల విద్య, నవంబరు 21, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని పదవతరగతి పరీక్షలు వచ్చే ఏడాది 2024 మార్చిలో జరిగే పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లించడానికి అన్‌లైన్ అప్లికేషన్ సబ్ మ్రిట్ చేయడానికి ఈనెల 30 వరకు గడువును పొడిగిస్తు పరీక్షల డైరెక్టరు దేవేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. అలస్యరుసుం లేకుండా ఈనెల 30 వరకు రూ.50 అలస్యరుసుంతో డిసెంబరు 1 నుండి 4వ తేది వరకు, రూ.200ల అలస్యరుసుంతో డిసెంబరు 5 నుంచి 9వ తేది వరకు,రూ.500ల అలస్యరుసుంతో డిసెంబరు 10 నుండి 14వ తేది వరకు ఫీజు చెల్లించవచ్చని ఉత్తర్వులు జారీచేశారు. ఎస్‌ఏ-1 పరీక్షల టైంటెబుల్‌లో స్వల్ప మార్పులుః జిల్లాలో సమ్మెటివ్ అసెస్‌మెంటు పరీక్షల్లో రాష్ట్రవ్యాప్తంగా మార్పులు చేస్తున్నట్లు అందుకు అనుగుణంగా పరీక్షల డైరెక్టరు దేవేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 29, 30 తేదిల్లో పరీక్షల బదులు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఉంటాయన్నారు. 6 నుంచి 8వ తరగతి విద్యారులకు 28న తెలుగు పరీక్ష, డిసెంబరు 1న హిందీ, 2న ఇంగ్లీషు, 4న గణితం, 5న ఫిజిక్స్, 6న జీవశాస్త్రం, 7న సోషల్, 8న టోఫీల్ పరీక్షలు ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# 1వ తేది నుండి 17వ తేదికి రైస్ పంపిణీ ముగించాలి - జేసి రాహుల్‌కుమారరెడ్డి



**నంద్యాల, నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అందించే పిడియప్ రైస్‌ను యండియు అపరేట్లు ప్రతి నెల 1వ తేదిన ప్రారంబించి 17వ తేదికి ముగించాలని నంద్యాల జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమారరెడ్డి అదేశించారు. మంగలవారము కలెక్టరు కార్యాలయంలో వైయస అర్ సెంటినరీ హాలు నందు జిల్లాలో ఉన్న యండియు అపరేటరు ్ల మరియు చౌక దుఖాణ డీలర్లతో ప్రత్యేకంగా సమీక్ష సమావేషము నిర్వహించారు. జిల్లాలో పౌరసరఫరా విభాగముద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవమారాలపై సుదీర్గముగా చర్చించారు. అయన మాట్లాడుతూ యండియు అపరేటర్లు తప్ప సరిగా ప్రతి నెల 1 తేదిన ఉదయం 7గంటలనుండి నిత్యావసర వస్తువుల పంపిణీ మొదలు పెట్టి ప్రతి అపరేటరు 120మంది కార్డుదారులకు తప్పకుండా పిడియఫ్ రైసు పంపిణీ చేయాలన్నారు.వీటిని 17వ తేదిలోగా ప్రతి యండిస్ అపేరేటర్లు వారికి కేటాయించిన ఫ్పి షాపు పరిదిలోని అందరు లబ్ ్దిదారులకు అంద చేయాలని అదేశించారు. బియ్యంతోమ పాటు కందిపప్పుమరియు ప్రతీ కార్డుదారునికి 1కెజీ బియ్యంబదులుగా కోజీఅ రాగులను లబ్దిదారులకు సక్రమంగా పంపినీ చేయాలని ఎవరైన నిర్లక్ష్యం వహించినా అక్రమ వ్యవహరాల్లో పాలు పంచుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌరసరఫరాల డిప్యూటి తహాశీలుదార్లు అందకూ ప్రతి నెల తప్పని సరిగా 10యండియు వాహనాలను 10యఫ్‌పిషాపులను తనికీ చేసి నివేదికలను అందించాలనియు అలాగే స్పందనలో వచ్చిన దరఖాస్తులను విచారించివెంటనే పరిస్కారించాలని అదేశించారు. ఈసమావేషంలో జిల్లా పౌరసరఫరాల అదికారి వెంకటరాముడు,సివిల్ సప్లైయ్ కార్పరేషన్ జిల్లా మేనేజరు బి.రాజు, ఎయస్‌ఓ రవిబాబు, పౌరసరపరాల డిప్యూటి తహాశీలుదారు మరియు సిబ్బంది యండియు అపరేటర్లు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ప్రోత్సాహం - కలెక్టర్



**కర్నూలు, నవంబర్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రబుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను మత్స్యకారులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మత్స్యకారులకు సూచించారు. మంగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఓఎన్జిసి కార్యకలపాలతో జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్య కార కుటుంబాలకు నెలకు రూ.11,500 చొప్పున ఆరు నెలలకు రూ.69వేలు అందిస్తున్నారు. నాలుగవ విడత ఆర్థిక సాయంగా రూ.161.86 కోట్లు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి నగదు మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమ చేశారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఏపి బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శివ శ్యామల కుమారి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, మత్స్యశాఖ జేడి శ్యామల, మత్స్యకార సొసైటీ సభ్యులు, ఆక్వా రైతులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల ఆదాయ మార్గాన్ని పెంచడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఆలోచించి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మత్స్యకారులు కూడా వ్యాపారవేత్తలుగా ఎదగడానికి గాను ఫిష్ ఆంధ్ర యూనిట్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. రాయలసీమ లాంటి కరువు ప్రాంతాల్లో కూడా ఎక్కడైతే మత్స్య సంపద ఉండదో అలాంటి ప్రాంతాల్లోని ప్రజలకు మత్స్య సంపదను పరిచయం చేసి తద్వారా మత్స్యకారుల ఆర్థిక ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాల పట్ల అవగాహన పెంచుకొని వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షిస్తూ మత్స్యకారులకు ప్రపంచ మత్స్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, సంక్షేమ పథకాల పట్ల ఆక్వా రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మత్స్యశాఖ అధికారి శ్యామల మాట్లాడుతూ కరువు వచ్చిన వరదలు వచ్చిన నష్టపోయేది కేవలం మత్స్యకారుడే అని వేటకు వెళ్లిన వారు తిరిగి వస్తారో లేదో అనే భద్రతా లేని ఒక ఉపాధిని వారు ఎంచుకోవడం జరిగిందన్నారు. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశ పెట్టడంతో పాటు కార్మిక శాఖ సహకారంతో కొన్ని భీమా పథకాలు, 60 సం.ల తరువాత కూడా పెన్షన్ అందేలా స్కీమ్ లు రూపొందించడం జరిగిందని వాటిని మత్స్యకారులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ సొసైటీ సభ్యులు, ఎఫ్డిఓలు, ఎఐఎఫ్, విఎఫ్ఎ, రైతులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన

– దిశ డిఎస్పీ ఐ.సుధాకర్‌రెడ్డి



**కర్నూలుకలెక్టరేట్,నవంబర్21,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఉత్తర్వుల మేరకు కర్నూలు దిశ పోలీస్‌స్టేషన్ డిఎస్పీ ఐ.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సెయింట్‌జోసఫ్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు,విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని,టెక్నాలజిని వాడుకుని నేరాగాళ్లు డబ్బు దోచుకుంటున్నారని వాట్సప్, ఫేస్‌బుక్,ఇతర యాప్‌ల లింకులు,ఈమెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నరన్నారు.ఈ విషయాన్ని ప్రతిఒక్కరు గమనించి అనవసర లింకులను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు నష్టాల పై గుర్తు తెలియని అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్,వాట్సప్,ఫేస్‌బుక్ చాటింగ్‌లకు దూరంగా ఉండాలని,ఓటిపీలు ఎవరికి చెప్పకూడదని తెలిపారు.తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను అపరిచిత వ్యక్తులతో పంచుకోకూడదని ఫోన్లల్లో ఓటీపీ,ఓఎల్‌ఎక్స్,పేటీఎం,గూగుల్‌పే,ఫోన్ పే,కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మేసేజ్‌లకు స్పందించకూడదని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి యువత చెడు అలవాట్లకు ఆకర్షితులై వచ్చే నష్టాలను,కుటుంబీకులు పొందే దుఖాలను వివరిస్తూ చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు దిశ పోలీస్‌స్టేషన్ సీఐ కళా వెంకటరమణ,జిల్లా స్పోర్ట్ సీఈవో రమణ,సెయింట్ జోసఫ్ కాలేజి డీన్ వై.శౌరిరెడ్డి,మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# మనమే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నాం...



**మిడుతూరు, నవంబర్21, ప్రభాతవార్త;** రండి కదలిరండి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంల్పోరరజల కోసం ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను వివరించడానికి ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలిగేది మనమేనని రండి పల్లెకు పోదాం ప్రభుత్వ పథకాలు వివరిద్దామంటూ ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, సింగిల్ విండో చైర్మన్ తమ్మిదల నాగతుల సిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తవ్వ చిన్నమల్లారెడ్డి, వైకాపా మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. మిడుతూరులో వైకాపా ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలోర్యాలీ అనంతరం మిడుతూరు-1 పరిధిలో మంగళవారం గ్రామ సచివాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్రలో ప్రత్యక్ష్యంగా ప్రజల నుంచి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికై ఎన్నో చర్యలు చేపట్టాడని, చెప్పిన హామీలు తూచ తప్పకుండా మాట తప్పకుండా అమలుపరిచాడన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో వినూత్న పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నరు. అంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలుతీరు ప్రజలకు అందే విధానం ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి గడప గడప వంటి సంచలన కార్యక్రమాలు చేపట్టి భయపడకుండా ప్రజల్లోకి వెళ్లి పథకాల ఫలితాలు ప్రజలకు వివరించిన ఘనత వైకాపా పార్టీకే దక్కుతుందన్నారు. పథకాల్లో అవినీతిని అడ్డుకట్ట వేయడానికి మధ్య దళారుల వ్యవస్థను ప్రజల వద్దకు రాకుండా అడ్డుకట్ట వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర సీఎం జగన్ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఈ విషయన్పరరతి ఒక్కరూ గుర్తించాలని వారు అన్నరు. గ్రామ సర్పంచ్‌లు జయలక్ష్మమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, సుంకేసుల రాముడు, జేపీసీ కన్వీనర్ రవి, ఈఓపీఆర్డఈ ఫకృద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధీర్, వైకాపా నాయకులు బన్నూరు నాగిరెడ్డి, మల్లు శివనాగిరెడ్డి, మల్లీశ్వర్‌రెడ్డి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెన్షన్

**నంద్యాల విద్య, నవంబరు 21, ప్రభాతవార్తః** విధుల పట్ల నిర్లక్ష్యం వహించారన్న కారణంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి వి రంగారెడ్డి మంగళవారం తెలిపారు. వివరాల మేరకు అధోని మండలం పెద్ద హరివనం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెండరీగ్రేడ్ ఉపాధ్యాయురాలు ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సి రాజ్యలక్ష్మీని, మరో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు బి మనోహార్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. పెద్ద హరివనం పాఠశాలలో చదువుతున్న ఐదవతరగతికి చెందిన ఏ మంజు, ఎం అక్బర్‌బాష అనే విద్యార్థులు పాఠశాల సమీపంలో నీటి ట్యాంకులో పడి మరణించారు. పాఠశాల జరిగే సమయంలో ఈసంఘటన జరిగినందును ఉపాధ్యాయుల నిర్లక్ష్యం ఇతర కారణాలతో వారిని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర ్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరు జాగ్రత్తగా తమ విధులను నిర్వహించాఈని ఏమాత్రం అజాగ్రత్త వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బ్రహ్మణ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి



**కర్నూలు విద్య, నవంబరు 21, ప్రభాతవార్తః** బ్రహ్మణ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సామాజిక వర్గ ప్రధాన సమస్యలపై ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య డిమాండ్ చేశాయి. ప్రతి నియోజకవర్గంలో బ్రహ్మణ భవనం నిర్మించాలని, ప్రతి దేవాలయం పాలక మండలిలో బ్రాహ్మణునికి ప్రాతినిధ్యం కల్పించుట, బ్రహ్మణ కార్పొరేషన్ పథకాలు పునరుద్దరించాలి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు కల్పిస్తున్న అవకాశ పథకాలు అర్హులైన బ్రహ్మణులకు వర్తింపచేయాలి, జనాభా దామాషా ప్రకారం బ్రహ్మణులకు రాజకీయ, సాంఘీక ప్రాధ్యానత ఇవ్వా. జిల్లాకు ఒక అపారకర్మల భవనాన్ని నిర్మించాలి, బ్రహ్మణ అమా ్మయి పెళ్లిళ్లకు ఆర్థికసాయం చేయుట తదితర డిమాండ్లతో ప్రభుతా ్వన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువుఉ బ్రహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు

:- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ



**ఆదోని రూరల్,నవంబరు 21,ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఉద్యోగం వచ్చే వరకు ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు నిరుద్యోగ బృతి అందిస్తుందని టిడిపి మాజీ ఇంచార్ జ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. మంగళవారం బాబు షూరిటీ-భవి ష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇందిరాన గర్‌లో ఎస్‌సి కాలనీలో ఇంటింట సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో గురించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలో వచ్చిన వెంటనే మహిళలకు సంబంధించిన మహాశక్తి గురించి ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలం చెందారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాలని వచ్చిన పారిశ్రామికవేత్తలు కూడా ఈయన చేసే దౌర్జన్యం నచ్చక పరిశ్రమలు స్థాపించకుండ వెనక్కి వెళ్లిపోతున్నాయన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ఏపికి వచ్చిన పరిశ్రమలు ఎన్నో వైసిపి నాయకులు ఒకసారి గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే తల్లికి వందనం కింద ఇంట్లో చదువుకునే విద్యార్థులందరికి రూ.15వేలు,ఆడబిడ్డ నిధి కింద 18సం॥లు నిండిన ప్రతి మహిళకు రూ.1500లు,మహిళలకు జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,మాజీ ఎంపిపి మురళీ,సాదిక్ వలి,జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు రామకృష్ణ,ఇంద్రానగర్ వీరేష్,రాఘవరెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి,పెద్దతుంబళం నరసింహులు, నాగేంద్ర,పరమేష్,సురేష్,భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.